



# ప్రతి అడుగు ఒక పోరాటమే

జో-ఫిన్లాండ్

జో, ఒకటి కంటే ఎక్కువసార్లు వెనక్కి తిరిగి వెళ్లిపోవాలని అనుకున్నాడు.

హెల్సింకిలోని 'ఒయికోస్ హౌస్'కు అతను మొదటిసారిగా వెళ్ళినప్పుడు అది సబ్బాతు విశ్రాంతి దినం ఉదయకాలం. అక్కడికి వెళ్ళడానికి మొదట అతని మనసు అంగీకరించలేదు. అప్పుడే తన విశ్వాస యాత్రను ప్రారంభించినప్పటికీ, ఇంటి నుండి బయలుదేరి, రైల్వే స్టేషన్కు నడిచి, రైలు ఎక్కి, ఆ తర్వాత ఒక తెలియని ఇంటి వైపు నడుచుకుంటూ వెళ్తున్నప్పుడు తీవ్రమైన ఆందోళన అతన్ని పట్టి వేధించింది.

"నేను వేస్తున్న ప్రతి అడుగు, ఒక పోరాటంలా అనిపించింది. "అప్పుడు నాకు 'ఆధ్యాత్మిక యుద్ధం' గురించి తెలియదు కానీ నేను అక్కడికి రావడం ఏదో ఒక శక్తికి ఇష్టం లేదని ఇప్పుడు నాకు తెలిసింది." అని జో, గుర్తుచేసుకున్నాడు

సాధారణంగా స్టేషన్ నుండి ఆ ఇంటికి చేరుకోవడానికి ఐదు నిమిషాలు మాత్రమే పడుతుంది. కానీ, ఇప్పుడు పదిహేను నిమిషాలు పట్టాయి. మరియు మూడు సార్లు ప్రార్థన చేయవలసి వచ్చింది. జో, తలుపు బయట నిలబడి డోర్‌బెల్ కొట్టడానికి సంశయించాడు.

ఒకవేళ నేను వచ్చింది పొరపాటు ప్రదేశం అయితే? లోపట ఉన్న వారు నన్ను అంగీకరించకపోతే ? అని అనుకున్నాడు. తాను డోర్‌బెల్ నొక్కినప్పుడు , ఐదు సెకన్లలో తలుపు ఎవరూ తీయకపోతే తిరిగి వెళ్లిపోవాలని తనకు తాను చెప్పుకున్నాడు

అయితే, జో డోర్‌బెల్ నొక్కిన వెంటనే తలుపు తెరవబడింది. చిరునవ్వుతో అతన్ని లోపలికి ఆహ్వానించారు. ఉదయము నుండి అతనిలో ఉన్న సంశయం , భయం మాయమైపోయింది.

"ఇది ఒక అడ్డంకిని దాటినట్లుగా ఉంది, క్షణంలో నా ఆందోళన మాయమైంది" అని జో చెప్పాడు. లోపలికి అతడు అడుగు పెట్టినప్పుడు, మొదటి సారిగా ఆ చర్చి భిన్నంగా ఉన్నట్లు అనిపించింది. జో, ఫిన్లాండ్‌కు రాకముందే ఆ గమ్యానికి అతని ప్రయాణం మొదలైంది. జో, తండ్రి ఫిన్లాండ్కు, తల్లి థాయ్‌లాండ్ చెందినవారు. థాయ్‌లాండ్‌లో జన్మించిన జో, తన బాల్యంలో ఎక్కువ భాగం ఎడ్వెంటిస్ట్ పాఠశాలల్లో

గడిపాడు. అతను బైబిల్ కథలు నేర్చుకున్నాడు, కీర్తనలు పాడాడు, భోజనం తినడానికి ముందు ప్రార్థన చేసేవాడు---కానీ అతనిలో విశ్వాసం లేన్నట్లుగా అనిపించింది."దేవుడు ఉన్నాడని నేను నమ్మాను,కానీ ఆయన నాకు వ్యక్తిగతంగా తెలియదు."అని జో చెప్పాడు.

జోకు 13 ఏళ్ల వయసులో, అతని తల్లి చనిపోయింది. ఆమె మరణానికి కొద్దికాలం ముందు క్రైస్తవ విశ్వాసాన్ని పొందినప్పటికీ, తల్లి మరణం జోను తీవ్ర గందరగోళానికి, చేదు అనుభవానికి గురిచేసింది. కొద్దికాలానికే తనకు ఆశ్రయంలా అనిపించిన యువ్వనస్తుల బృందం అతనికి దూరమయ్యారు. మరియు దేవుని గురించిన అతని ప్రశ్నలకు సమాధానం లభించలేదు.

“ప్రేమగల దేవుడు నా తల్లిని, ఆపై నాకు తోడుగా ఉన్న యువ్వనస్తుల బృందంను ఎందుకు తీసుకువెళ్లాడో నాకు అర్థం కాలేదు “కాబట్టి, నేను దేవునికి దూరంగా వెళ్ళిపోయాను.” అని జో చెప్పాడు. కొన్నాళ్లుగా జో పార్టీలు, మద్యం మరియు తరువాత ఇతర ఆధ్యాత్మిక మార్గాలు ఎక్కడెక్కడో తిరిగాడు. ఏదీ కూడా ఎక్కువ కాలం నిలవలేదు. అతనికి 20 సంవత్సరాలు దాటేప్పటికీ, తన జీవితం శూన్యంగా ఉన్నట్లు జో భావించాడు. నిస్పృహ మరియు ఆందోళన తీవ్రతరం అయ్యింది. ఈ లోకంలో నాకు ఏమీ లేదని నేను భావించాను అని అతను చెప్పాడు.

తన జీవితంలో అత్యంత క్లిష్టమైన దశకు చేరుకున్నప్పుడు," ప్రార్థించు" అనే ఒకే ఒక్క మాట జో హృదయంలో బలంగా నాటుకుపోయింది.“ఆ ప్రార్థన ఎవరికి ఉద్దేశించబడిందో నాకు బాగా తెలుసు. నేను చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు తెలుసుకున్న దేవుడే అని తెలుసుకున్నాను.” అని జో అన్నాడు.ఆ రాత్రి అంతా , జో నిజాయితీగా, నిర్విరామంగా ప్రార్థించాడు మరియు తనలోనున్న బాధను తొలగించి, మంచి జీవితం దయచేయమని దేవునిని వేడుకున్నాడు.

కొన్ని నెలలు గా నిద్రకు దూరమైన అతడు అలసిపోయి నిద్రపోయాడు. అతను మేల్కొన్నప్పుడు, ఏదో భిన్నంగా అనిపించింది."నాలోనున్న నిరాశ పోయింది," అది ఖచ్చితంగా దేవుని వలననే అయి ఉండాలి."అని అతను చెప్పాడు.

కొన్ని రోజుల తరువాత, శీతాకాలంలో చీకటిలో సైకిల్‌పై పనికొరకు వెళ్తుండగా, జో తన హృదయంలో ఆనందం ఉప్పొంగడాన్ని అనుభవించాడు. “సూర్యుడు కేవలం నా కోసమే ప్రకాశిస్తున్నట్లు అనిపించింది,” అని అతను చెప్పాడు. కృతజ్ఞతా హృదయంతో, అతను తన జీవితాన్ని పూర్తిగా దేవునికి అంకితం చేశాడు. ఆ తర్వాత కొద్దికాలానికే, జో ‘ఒయికోస్ హౌస్’నుండి వచ్చిన ఆహ్వానాన్ని అనుసరించాడు.

“నేను అంతకుముందెన్నడూ అలాంటి చర్చి అనుభవాన్ని పొందలేదు,” అని అతను చెప్పాడు. “ప్రజలు శ్రద్ధగా విన్నారు. వారు నా కథ తెలుసుకోవాలనుకున్నారు. అక్కడ ఎలాంటి విమర్శ లేదు---కేవలం ఆత్మీయత మాత్రమే ఉంది. అని అతను చెప్పాడు. “జో, ఆ మొదటి సబ్బాతుదినమున చాలాసేపు అక్కడ ఉండి , ప్రజలతో మరలా మరలా తన సాక్ష్యం పంచుకున్నాడు. తాను ఒక ఆధ్యాత్మిక కుటుంబాన్ని కనుగొన్నాడని తెలుసుకున్నాడు.

“ఒయికోస్ హౌస్ “ యేసు గురించి, ఆయన బోధనలు గురించి మాత్రమే మాట్లాడదు. వాటిప్రకారం జీవించడానికి ప్రయత్నిస్తుంది. అది నా హృదయాన్ని స్పందింప చేసింది” అని జో అన్నాడు. ఇప్పుడు జో థియాలజి చదువుతున్నాడు, తన మాదిరి దేవునిని వెదకుచున్న ఇతరులను కలుసుకొని ఒయికోస్ హౌస్ వంటి కొత్త సంఘాలు స్థాపించుట ద్వారా సువార్త పరిచర్య చేయడం అతనికి ఉన్న కల. అందుకు సిద్ధమవుతున్నాడు.

“ఒయికోస్ హౌస్ దేవుని రాజ్యంకనుగొనడంలో ఇతరులకు సహాయం చేయుటకు ఒక సాధనమై ఉన్నది. నా జీవితాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూచినట్లయితే , నా జీవితంలోని ప్రతి దశలో దేవుని హస్తాన్ని చూచాను” అని జో చెబుతున్నాడు. జో యొక్క విశ్వాస ప్రయాణం, ఆ సంఘాన్ని కనుగొనడంలో అన్వేషణ మనకు గుర్తు చేస్తుంది.

ఒయికోస్ హౌస్, సువార్త సేవల ద్వారా ప్రజలకు ఉన్న ఒంటరితనం, సందేహం లేదా భయములను క్రీస్తు యొక్క ప్రేమ ద్వారా పోగొట్టుటకు ప్రయత్నము చేయుచున్నది.

ఈ త్రిమాసం యొక్క 13వ సబ్బాతు కానుకలు ఒయికోస్ హౌస్ విస్తరణకు, మరియు కొత్త చర్చిలు స్థాపించుటకు వినియోగించబడుచున్నవి. నమ్మకంగా మీరు ఇచ్చుచున్న కానుకలను బట్టి మీకు మా కృతజ్ఞతలు.